ఆల్బెండజోల్‌తో బాల్యం ఆనందకరం

విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ


నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేస్తున్న ముఠాగోపాల్


విద్యార్థులకు మాత్రలు వేస్తున్న డాక్టర్ రవీంద్ర నాయక్, వైద్యాధికారులు

కాచిగూడ: నులిపురుగుల నివారణలో భాగంగా చిన్నారులకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాచిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులతో రక్తహీనత, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, తీవ్రమైన కడుపునొప్పి వస్తుందన్నారు. 19 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఈ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి, ఉప విద్యాధికారి విజయలక్ష్మీ, సుమన్, వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మీనక్, డాక్టర్ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్‌ఎం మాధవి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్/కవాడిగూడ: పిల్లలకు చిన్నవయసు నుంచే మంచి అలవాట్లు నేర్పిస్తే ఆనందకరమైన బాల్యాన్ని పొందుతారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముషీరాబాద్, కవాడిగూడ డివిజన్ గగన్‌మహల్‌లోని హెల్త్ సెంటర్‌లో పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను స్థానిక కార్పొరేటర్ జి. రచనశ్రీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల మందుల వాడకంతో రక్తహీనత తగ్గి పోషణ మెరుగుపరుడుతుందన్నారు. మెరుగైన మానసిక అభివృద్ధితో పాటు శారీరక అభివృద్ధి జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నులిపురుగుల మందులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఏఎంఓహెచ్ డాక్టర్ మైత్రేయి. గగన్‌మహల్ హెల్త్‌సెంటర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, సిబ్బంది మంగ, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహా, మీ డియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్‌డి సాయి కృష్ణ, నాయకులు పానుగంటి ప్రభాకర్, కొల్లగడ్డ రాజశేఖర్, మహిళా నాయకులు రూప, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నింబోలిఅడ్డలో...

నులి పురుగులు ఉన్న పిల్లలు అనేక హానికరమైన సమస్యలతో బాధపడతారని, దీనిపై ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల నిర్లక్ష్యం చేస్తున్నారని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ అన్నారు. గురువారం కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డలోని అంగన్‌వాడీ సెంటర్స్, లాల్ బహదూర్ స్కూల్‌లో జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమం జరిగింది. నులిపురుగుల నిర్మూలన అవగాహన కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించి విద్యార్థులకు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్, నర్సుబాయి, సిస్టర్ ఇందిర, ఆశావర్కర్ సబిత, అంగన్‌వాడీ టీచర్ శోభ, బీజేపీ నేతలు మల్లికార్జున్, రమాదేవి, సుభాష్ పటేల్, ఎస్.రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులతో చిన్నారుల్లో రక్తహీనత

నల్లకుంట: నులి పురుగులు ఆరోగ్యాన్ని నులిమేస్తాయని, నులి పురుగుల ప్రభావంతో చిన్నారుల్లో రక్తహీనత కలుగుతుందని నల్లకుంట కార్పొరేటర్ అమృత చెప్పారు. చిన్ననాటి నుంచి పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నల్లకుంట డివిజన్ పరిధిలోని గోల్నాక మార్కెట్, భాగ్యనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాధారణంగా నులి పురుగులు 1 నుంచి 18 ఏళ్లలోపు వారికి ఎక్కువగా వ్యాపిస్తాయన్నారు. పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి రాగానే కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవడం, అలాగే మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకునేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మాత్రలు ఎలాంటి హానీ కలిగించవన్నారు. అనంతరం చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


చిన్నారికి నులి పురుగుల మందు వేస్తున్న కార్పొరేటర్ అమృత


విద్యార్థులకు నులి పురుగుల మందు వేస్తున్న కాలేరు వెంకటేశ్

అంబర్‌పేటలో...

అంబర్‌పేట: 15 ఏళ్లలోపు పిల్లలు నులి పురుగుల నివారణ మందులు వేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు. చిన్నారుల శరీర ఎదుగుదలకు నులి పురుగులు ఆటంకం కలిగిస్తాయని, వాటిని నివారించేందుకు మందులు వేసుకోవాలన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం అంబర్‌పేట నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో స్థానిక కార్పొరేటర్లతో కలిసి విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందు బిల్లలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు అవగాహన కలిగి పిల్లలకు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి, డాక్టర్ దీప్తి పటేల్, డాక్టర్ హర్షిత, డాక్టర్ హర్షశ్రీ, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో...


బస్తీ దవాఖానాలో నులిపురుగుల మందులు వేస్తున్న కార్పొరేటర్ కె.రవిచారి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని ఈడబ్ల్యుఎస్ క్వార్టర్స్‌లోని బస్తీ దవాఖానాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవిచారి మాట్లాడుతూ పిల్లలను నట్టలు పెరగడం వల్ల అనారోగ్యానికి దారి తీస్తుందన్నారు. పరిశుభ్రతను పాటించకపోవడం, బయట ఆహారాన్ని తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుకోకపోవడం వల్ల నట్టలు తయారైయ్యే ప్రమాదం ఉందన్నారు. డిప్యూటీ ఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండుసార్లు నట్టల నివారణ మందును పిల్లలకు ఇస్తున్నామని తెలిపారు. కింగ్ కోఠి క్లస్టర్ పరిధిలోని 224 కాలేజీలు, స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 72 వేల మందికి మెడిసిన్ ఇచ్చినట్లు తెలిపారు. ఒకవేళ మెడిసిన్ తీసుకోని వారు ఈ నెల 27న తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమూల్య, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ రామలక్ష్మి, ఏఎన్‌ఎంలు మరియమ్మ, లలిత, రమాదేవి, ఆశావర్కర్స్ సునీత, సురేఖ, స్థానిక నాయకులు కె.ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి



ముషీరాబాద్: క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్‌లు పేర్కొన్నారు. గురువారం గోల్కొండ చౌరస్తా సమీపంలోని ఎంబీ చర్చి ఆవరణలో ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ 28వ వార్షికోత్సవం ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ డాక్టర్ గిడియన్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అమలు జరిగేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, ఏఐసీఎఫ్ జాతీయ అధ్యక్షులు గడ్డపాటి విజయ్‌బాబు, జాతీయ ఉపాధ్యక్షులు డేవిడ్ కదారి, బిషప్ శ్యామ్యూల్‌జాన్, డాక్టర్ ఎస్.అబ్రహం, కళ్యాణి, దయానంద్, జయశ్రీ, ప్రవీణ్‌కుమార్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

త్వరితంగా మరమ్మతులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌తో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసమయ్యాయని వాటికి సంబంధించిన మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. గురువారం ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌లో గుంతలు పడ్డ రోడ్లను పరిశీలించారు. వెంటనే వాటికి మరమ్మతులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ఉపేందర్, డిచ్ శ్రీనివాస్, వాటర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బండికి అభినందనలు...



కాచిగూడ: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి రాష్ట్రానికి వచ్చిన బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు కె.గీతామూర్తి ఆధ్వర్యంలో మహిళా ప్రతినిధులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా 'గిని– అద్వైత గని' (అద్వైత సుధానిధి) పుస్తకాన్ని ఆమె బండి సంజయ్‌కి బహూకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రతినిధులు జయశ్రీ, మీనా క్షి, గిరిధారి, బండారి రాధిక, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల పరిశీలన


మహంకాళి ఆలయ పరిసరాల్లో ముంపు సమస్యను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు, అధికారులు

అంబర్‌పేట: అంబర్‌పేట ప్రధాన మహంకాళి ఆలయ పరిసరాల్లో వర్షపు ముంపు సమస్యలను పరిష్కరించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగాన్ని కోరారు. ప్రతి వర్షాకాలంలో కొద్దిపాటి వర్షానికి ఆలయ పరిసరాలు నీట మునగడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు ఆలయ పరిసరాల్లో ముంపు సమస్యను పరిశీలించారు. వచ్చే నెలలో బోనాల వేడుకలు ఉంటాయని ఈలోపే ముంపు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గాప్రసాద్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శంకర్‌గౌడ్, రంగంపల్లి రాజు, గడ్డం శ్రీధర్‌గౌడ్, సీహెచ్ సుధాకర్, హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యపై విశ్వాసం కోల్పోతున్న విద్యార్థులు

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ



సమావేశంలో వేముల రామకృష్ణ

కాచిగూడ: వైద్య విద్య పట్ల కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు వైద్య విద్యపై విశ్వాసం కోల్పోతున్నారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. గురువారం కాచిగూడలో విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్‌లో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరిపించాలని అన్నారు. భారతదేశ వైద్యవిద్యకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందని, భారతీయ వైద్య విద్యార్థులకు విదేశాలలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత వైద్యవిద్య పట్ల నీలిమేఘాలు కమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెంటనే స్పందించి నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు భరోసా కల్పించాలని కోరారు. కేంద్ర విద్యాశాఖ యుజీసీ నెట్ -2024 (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్)ను రద్దు చేసిందని, అయితే నీట్, నెట్ పేర్లు దాదాపు ఒకే రకంగా ఉండటంతో చాలామంది నీట్ పరీక్ష రద్దు చేశారనే అయోమయానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. నీట్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఎంతవరకైనా పోరాడుతామని వేముల రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు రాజేష్, ప్రవీణ్, అనిల్, సురేష్, వేణు, జగదీష్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక దృఢత్వం

- యోగా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


యోగా డేలో విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: యోగాతో సంపూర్ణ మానసిక దృఢత్వం లభిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. గురువారం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్, ఇన్‌స్టిట్యూట్ ఫర్ కల్చరల్ ట్రైనింగ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి హాజరై యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతికి అద్దం పడుతుందని ఆయన అన్నారు. యోగాను వయస్సుతో సంబంధం లే కుండా ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కారస్పాండెంట్ శ్రవణ్, రామూర్తి, మధుసూదన్, రాజశేఖర్‌రెడ్డి, సత్యంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నిరంజన్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీట్ లీకేజీపై కేంద్రం సమాధానం చెప్పాలి


నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కవాడిగూడ: నీట్ పరీక్ష లీకేజీపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌పై భరోసాను కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జి నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీపై న్యాయవిచారణ జరపాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసి క్రాస్‌రోడ్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం .శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబీబీఎస్ ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. జూన్ 14న విడుదల కావల్సిన నీట్ ఫలితాలను దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాల రోజున జూన్ 4న పదిరోజుల ముందుగానే విడుదల చేయడం పట్ల నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయనటానికి బలం చేకూరుతుందన్నారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షకు హాజరైన 24లక్షల మంది విద్యార్థుల భవిష్త్‌ను ప్రశ్నార్థకంగా మార్చింది కేంద్ర ప్రభుత్వం అని విమర్శించారు. నీట్ లీకేజీకి నైతిక బ్యాధత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకునే విదానాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, సీఐటీయూ నగర కార్యదర్శి ఎం. వెంకటేష్, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుంటానని నమ్మించి...

కాచిగూడ: పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఫలక్‌నుమాకు చెదిన యువతి (28) చిక్కడపల్లిలోని హాస్టల్‌లో ఉంటోంది. లక్డికాపూల్‌కు చెందిన విశాల్ (27) ప్రైవేట్ ఉద్యోగి. వీరిద్దరు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి కాచిగూడలోని ఓ హోటల్ లాడ్జీలో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని బుదవారం రాత్రి ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తనను కాదని అతడు మరో యువతిని ఇటీవల పెళ్లి చేసుకున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని యువకుడి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... ఓల్డ్‌సిటీ అహ్మద్‌నగర్, ఈదిబజార్‌కు చెందిన కైజర్ సోహెల్ (22) డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. యాకుత్‌పుర - ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తూ రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కైజర్ రైలు ఢీకొని మరణించలేదని కొందరు గుర్తుతెలియని దుండగులు అతన్ని హత్యచేసి రైలు పట్టాలపై పడేసి పారిపోయి ఉంటారనే అనుమానం కు టుంబ సభ్యులు, బంధువులు వ్యక్తం చేస్తున్నా రు. ఈ విషయంపై రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదిక వస్తే గాని ఏమి చెప్పలేమని తెలిపారు.

ఎస్‌బీఐ ఆఫీస్ బాయ్ ఆత్మహత్య

కాచిగూడ: ఎస్‌బీఐ ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ హెచ్. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... కాచిగూడ, సుందర్ నగర్ ప్రాంతానికి చెందిన ఆర్.మహేష్ (35) ఎస్‌బీఐలో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఇంట్లో హుక్కుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోదరుడు ఆర్.శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిబ్బంది హాజరు పరిశీలన

హిమాయత్‌నగర్: తాజాగా జీహెచ్‌ఎంసీ పరిధిలో శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ పేరుతో భారీ స్కామ్ జరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సిబ్బంది ఫేస్ రికగ్నేషన్ ద్వారా హాజరు విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నారు. నగరంలోని దోమలగూడ ఏరియా ఏవీ కాలేజీ వద్ద కవాడిగూడ ఎస్ఎఫ్ఏ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరు నమోదుపై ఫేస్ రికగ్నేషన్ యాప్‌లో చేస్తున్న హాజరు విధానంపై గురువారం అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. హాజరు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.

నామినేటెడ్ పదవులతో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి

సీఎం రేవంత్‌రెడ్డికి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. మహేష్ యాదవ్ విజ్ఞప్తి



కాచిగూడ: ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న పార్టీ సీనియర్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.మహేష్ యాదవ్ టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం కాచిగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కష్టకాలంలో కూడా పార్టీనే నమ్ముకుని పార్టీ కోసమే పనిచేసిన నేతలకు గుర్తింపు కల్పించాలని కోరారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని, ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలను తమ పరిధిలో విజయవంతంగా పూర్తి చేసిన నేతలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా పార్టీ కార్యకర్తలతో కలిసి సీనియర్ నేతలు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. సీనియర్ నేతలు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తే వారు మరింత ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీని మరింత అభివృద్ధి దిశగా పయనించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీ సీనియర్లకు గుర్తింపు కల్పించే విధంగా పార్టీ అధిష్టానం, సీఎం, మంత్రులు అన్ని విధాలుగా ఆలోచించాలని కోరారు.

రైల్లో ప్రయాణికుల వస్తువులు, ఆభరణాల చోరీ

కాచిగూడ: రైల్లో ఓ ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు చోరీకి గురైన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతికి చెందిన శంకరమ్మ ఈ నెల 12న రేణిగుంట నుంచి కాచిగూడకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తుంది. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో రైలు దిగి చూసుకోగా చేతి బ్యాగు జిప్ తెరచి ఉంది. అందులోని రూ.30వేల విలువైన బంగారు ఆభరణాలు ఉన్న బాక్స్ కనబడలేదు. దీంతో గురువారం బాధితురాలు కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ల్యాప్‌టాప్ చోరీ

కాచిగూడ: రైల్లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ల్యాప్‌టాప్ బ్యాగు చోరీకి గురైన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 16వ తేదీన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకట సాయి తేజ గుంటూరు నుంచి కాచిగూడకు రైల్లో వస్తున్నాడు. 17న రైలు కాచిగూడ స్టేషన్‌కు వచ్చాక చూసుకునే సరికి ల్యాప్‌టాప్, పాన్‌కార్డు తదితరాలు ఉన్న బ్యాగు కనిపించలేదు. దీంతో బాధితుడు గురువారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్ ఫోన్లు చోరీ


కాచిగూడ: రైల్లో ప్రయాణికుడి చేతి ఉంగరం, రెండు సెల్‌ఫోన్లు చోరీకి గురైన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి సతీష్ కుమార్ బుధవారం మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైల్లో కాచిగూడకు వస్తున్నాడు. గురువారం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో చూసుకునే సరికి చేతి వేలికున్న బంగారు ఉంగరం, ఐఫోన్, సెల్‌ఫోన్, జేబులోని రూ.800 నగదు కనబడలేదు. దీంతో బాధితుడు కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శంకర్ యాదవ్‌కు నివాళి

అంబర్‌పేట: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు శంకర్ యాదవ్‌కు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నివాళులు అర్పించారు. గురువారం సికింద్రాబాద్‌లో జరిగిన శంకర్‌యాదవ్ సంస్మరణ సభకు ఎమ్మెల్యే స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

చిక్కడపల్లిలో...

చిక్కడపల్లి : తలసాని శంకర్‌యాదవ్ పార్టీ అభివృద్ధి, ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని బీఆర్ఎస్ యువజన విభాగం నేత ముఠాజైసింహ అన్నారు. గురువారం మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసానిశంకర్‌యాదవ్ సంతాపసభ సందర్భంగా శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేష్‌కుమార్, పి.సత్యనారాయణ, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, ముషీరాబాద్ అధ్యక్షులు కొండ శ్రీధర్‌రెడ్డి, ముషీరాబాద్ మహంకాళి దేవస్థానం చైర్మన్ ఎయిర్‌టెల్‌రాజు, ఆకుల అరుణ్ పాల్గొన్నారు.


శంకర్‌యాదవ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

హుస్సేన్‌సాగర్ నాలా నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయాలి

చిక్కడపల్లి : హుస్సేన్‌సాగర్ నాలా నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నేత ముఠా జైసింహ అన్నారు. గురువారం డివిజన్‌లోని సబర్మతినగర్‌లో ఆయన అధికారులు ఏఈ శ్యాంసుందర్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుడంతో నాలా పరిహాహక ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. వర్షాలు కురిసిన సమయంలో వరద నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదముందన్నారు. బస్తీవాసుల ఇళ్లకు ఎలాంటి నష్టం కలుగకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముచ్చకుర్తి రాకేష్‌కుమార్, నేతలు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ, జీవై గిరి, ఎండీ గౌస్, హనుమంతు, కిరణ్, సుధాకర్, విట్టల్, గడ్డమీదిశ్రీనివాస్, చందు, సంపత్‌గౌడ్, సాయియాదవ్, బాబ్జీ, బస్తీ నాయకులు నర్సింగ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

ముషీరాబాద్: బీసీ కులగణన చేసిన తర్వాతనే మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జా తీ య అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణ అడ్వొకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఆందోల్ బొమ్మనబోయిన వేద్ ప్రకాష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం సాయంత్రం హైదరాబాద్ విద్యానగర్ బీసీ భవన్‌లో వేద్ ప్రకాష్‌యాదవ్‌కు నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య అందజేశారు. ఈ సందర్భంగా వే ద్ ప్రకాష్‌యాదవ్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, బీసీలకు రాజ్యాధికారం కావాలంటే పోరాటం చేయాలన్నారు. హైకోర్టు సీనియర్ అడ్వొకేట్‌లు బత్తుల కృష్ణ, వినోద్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనంతయ్య, వెంకటేష్, వేముల రామకృష్ణ, రాజేందర్, మల్లేష్ పాల్గొన్నారు.

రౌడీషీటర్‌కు కౌన్సెలింగ్

చిక్కడపల్లి : రౌడీషీటర్‌లు ఏదైనా కేసులలో సంబంధం లేకుండా తల దూరిస్తే కఠినచర్యలు తప్పవని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య హెచ్చరించారు. గురువారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో నాగమయ్యకుంటకు చెందిన కూరగాయలు విక్రయించే రౌడీషీటర్ అనిల్(20), కుటుంబ సభ్యుల ముందు కౌన్సెల్సింగ్ సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ తగాదాలు, ఇతరత్రా విషయాలలో స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠినంగా తీసుకుంటామన్నారు.